క్లుప్తంగా

ఘనంగా దేవాలయ వార్షికోత్సవం



ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

అడవిదేవులపల్లి : మండలం మునిమానిక్యం గ్రామంలో శ్రీ అభయ అంజనేయస్వామి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కోటేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిశేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో జిల్లా స్థాయి ఎద్దుల బల ప్రదర్శన పోటీలను డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ ప్రారంభించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్‌నాయక్, సూర్య ప్రసాద్, లక్ష్మీనారాయణ, చిరంజీవితో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొత్తనందికొండలో కబడ్డీ పోటీలు



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

అడవిదేవులపల్లి : మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువతకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్‌నాయక్, ఎస్‌ఐ శేఖర్ మాట్లాడుతూ క్రీడల వలన యువకులలో స్నేహభావంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలునాయక్, కొర్ర అశోక్, మోతీలాల్, బంగారు, రమేష్, పాండు, శివ, బిచ్చు, హనుమంతు పాల్గొన్నారు.

బాధితుడి కుటుంబానికి పరామర్శ



దగ్ధమైన గడ్డివామును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : తిరుమలగిరి(సాగర్) మండలంలోని రాజవరంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త సొడబోయిన శ్రీనివాస్ గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధమై సుమారు రూ. లక్ష ఆస్తి నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సోమవారం రాజవరంలో గ్రామంలో బాధితులు సొడబోయిన శ్రీనివాస్‌ను పరామర్శించారు. అనంతరం ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను బాధితుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లి పెద్దిరాజు, బీవీ రమణరాజు, నాగేండ్ల వెంకట్‌రెడ్డి, తేరా రాఘవరెడ్డి, చుక్క లచ్చయ్య, పుల్లంరాజు, నరసరాజు, చింతకాయల నరసింహచ గురవయ్య, మల్లి, నాగార్జున, లింగాల శంకర్, పోలేపల్లి అంజి తదితరులు ఉన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

కట్టంగూర్ : క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం మండలంలోని మునుకుంట్ల గ్రామంలో కబడ్డీ పోటీలు. పందెనపల్లి గ్రామంలో వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం పందెనపల్లి గ్రామంలో మల్లన్న స్వామి బోనాల పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింహ, మండల సుక్కయ్య, శంకర్‌రెడ్డి, సాగర్, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి : మండలంలోని శాపల్లి గ్రామంలో గల శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్ల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వేడుకల్లో పాల్గొన్ని కల్యాణం తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పల్లెల్లో భోగి పండుగ సందడి



పెద్దవూర: బట్టుగూడెంలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు



హాలియాలో..

మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లెలలన్ని భోగి ముగ్గుల శోభతో తెలుగు లోగిళ్ల వెలుగులీనుతున్నాయి. వెకుజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారులకు తల్లిదండ్రులు, పెద్దలు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. గ్రామాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, క్రీడలు నిర్వహించి బహుతులు అందజేశారు.

- సాక్షి, నెట్‌వర్క్



గుర్రంపోడు : చిన్నారికి భోగి పండ్లు పోస్తున్న కుటుంబ సభ్యులు



పెద్దవూర: పాల్తీతండాలో చిన్నారులపై భోగి పండ్లను పోస్తున్న తల్లిదండ్రులు



మిర్యాలగూడ అర్బన్‌లో..



త్రిపురారం : భోగి మంటల వద్ద మహిళలు, చిన్నారులు



నాగార్జునసాగర్ : నందికొండలో..

మెల్విన్ జోన్స్ ఆశయ సాధనకు కృషి చేయాలి



మిర్యాలగూడ : మెల్విన్ జోన్స్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ : మెల్విన్ జోన్స్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లయన్స్ మెయిన్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎనగడ్ల లింగయ్య, జూలకంటి మల్లారెడ్డిలు అన్నారు. సోమవారం మెల్విన్ జోన్స్ 146వ జయంతి సందర్భంగా పట్టణంలోని రంగాచార్యులు, రంగనాయకమ్మ కంటి ఆస్పత్రిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసిని నివాళులర్పించారు. అనంతరం లేబర్ అడ్డా వద్ద కార్మికులకు అల్పాహారం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాల్లో 14 లక్షల సభ్యత్వం కలిగి ఉన్న లయన్స్‌క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను చేస్తుందన్నారు. పేదలకు అన్నదానం, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన ఫర్నీచర్, పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ, వృద్ధాశ్రమంలో పేదలకు అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించి వేలాది మందిని ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎం .నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, రాజు, పాశం రవీందర్‌రెడ్డి, అనంతరెడ్డి, గుండ రామారావు, పాశం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

పట్టణంలో పేదలకు క్లబ్ మాజీ గవర్నర్ బాలయ్య సహకారంతో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ మల్టీ జోనల్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, షేక్ యూసుఫ్, గుండా సత్యనారాయణ, కందిబండ శ్రీనివాస్, నీలా శ్రీను, భోనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాస్, పూరణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, లక్ష్మారెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం



డ్రెయినేజీ పనులు ప్రారంభిస్తున్న పుట్టల కృపయ్య

వేములపల్లి : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య అన్నారు. సోమవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.5లక్షలతో చేపడుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండల అభివృద్ధికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎనలేని కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాదూరి కిరణ్‌రెడ్డి, పుట్టల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, నగేష్, భారీ పాండు, కొమ్మన బోయినత మంగమ్మ, ఆంజనేయులు, రాచూరి వెంకన్న, మామిడి అర్జున్, బొడ్డు జానకిరాములు, జెర్రిపోతుల సురేందర్, కందిమళ్ల రవీందర్‌రెడ్డి, పందుల సైదులు, సత్యం, మిన్నయ్య, వడ్డెగాని సూరయ్య, పందుల భిక్షం, బొమ్మగాని జాని పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో వాటా కల్పించాలి



హాలియా : ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న నాయకులు

హాలియా : సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో సగభాగం వాటా కల్పించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. హాలియాలోని 4వ వార్డులో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐక్యతను పెంపొందించే రంగవల్లి కార్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన దాతలు బ్రహ్మచారి, రమేష్, వీరారెడ్డి , వెంకట్‌రెడ్డి, వెంకటేశ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ , రైతు సంఘ నాయకులు రామ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ధనమ్మ, వెంకన్న, వెంకన్న, సురేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

మాలధారులకు అల్పాహారం, అన్నదానం

మిర్యాలగూడ : పట్టణంలోని పులిమేడు ఆశ్రమం ప్రధాన గురుస్వామి దేశిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు, రైలు ప్రయాణీకులకు అల్పాహారం, అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశిడి శేఖర్‌రెడ్డి మాట్లాడారు. 30ఏళ్లుగా తాము శబరి యాత్ర చేస్తున్నామని, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని ఆదర్శంగా తీసుకోని శబరిమలకు వెళ్లే మాలధారులకు అన్నదానం, వస్త్దానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానకిరాంరెడ్డి, లక్ష్మణ్, కిశోర్‌రెడ్డి, రంగారావు, డప్పు శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, రామారావు, రాజా, శ్యామ్‌సుందర్ రెడ్డి, ఓరుగంటి శివ, యాదిరెడ్డి, రమేష్‌గౌడ్, కొండల్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా గోదా రంగనాథుల కల్యాణం



దేవరకొండ : గోదాదేవి, రంగనాథుల స్వామి వేషధారణలో ఉన్న చిన్నారులతో గుత్తా సుఖేందర్‌రెడ్డి, బాలునాయక్



కొండమల్లేపల్లిలో..

దేవరకొండ : ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా దేవరకొండ పట్టణంలోని శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గోదా రంగనాథుల తిరు కల్యాణ మహోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహ, ముక్కమళ్ల వెంకటయ్య, పున్న వెంకటేశ్వర్లు, దొడ్డి అశోక్, శిరందాసు కృష్ణయ్య, నల్లగాసు జాన్ యాదవ్, దేవేందర్‌రావు, పొన్నెబోయిన సైదులు, వడ్త్య దేవేందర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

హాలియా : ధనుర్మాసా ఉత్సవాల సందర్భంగా సోమవారం హాలియా పట్టణంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో గోదారంగనాథ స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రతాపపురం వెంకటాచార్యులు, అబ్రపూడి రమణ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ్యాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : పట్టణ కేంద్రంలోని స్థానిక హైదరాబాద్ రోడ్డులోని మల్లెల గట్టుపై సోమవారం భోగి పండుగను పురస్కరించుకొని గోదా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కుంభం మనోహర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



హాలియాలో..

పార్కింగ్ స్థలాల పరిశీలన

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో దర్గా వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాలను సీఐ చరమందరాజు సోమవారం వక్ఫ్ బోర్డు అధికారులు, స్థానిక పెద్దలతో కలిసి పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కోసం ఆయా ప్రాంతాల్లోని భూముల రైతులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. నేరేడుచర్ల, మఠంపల్లి మీదుగా వచ్చే వాహనాల కోసం, శూన్యపహాడ్ మీదుగా వచ్చే వాహనాల కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించి నేలను చదును చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ లక్ష్మీనర్సయ్య, నాయకులు ఎస్‌వీ.సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్ పాల్గొన్నారు.

త్రిపురారం పీఏసీఎస్ పాత భవనాన్ని కూల్చొద్దు



త్రిపురారం : ఇన్‌చార్జ్ సీఈఓ సైదులుకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు, రైతులు

త్రిపురారం : మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలోని ప్రాథమిక సహకార సంఘం (పీఏసీఎస్) పాత భవనాన్ని కూల్చొద్దని పీఏసీఎస్ సంఘం సభ్యులు, రైతులు కోరారు. త్రిపురారం పీఏసీఎస్ సంఘం పాత భవనం, గోదాంను కూల్చి నూతన భవనాల నిర్మాణాలు చేపట్టాలని ఇటీవల చైర్మన్ ఆధ్వర్యంలో పాలకవర్గం తీర్మానం చేశారు. దీంతో నూతన భవనాన్ని నిర్మించాలని పాలకవర్గం చేసిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ సంఘం సభ్యులు, రైతులు సంయుక్తంగా సోమవారం ఇన్‌చార్జ్ సీఈఓ సైదులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతుల అభివృద్ధి ఉపయోగపడే సంఘం డబ్బులను అనవసరంగా ఖర్చులు చేయడం తగదన్నారు. వినియోగంలో ఉన్న భవనాలను కూల్చి నూతన భవాలను కట్టడం వల్ల కమీషన్ వస్తుందని పాలక వర్గం చూస్తుందని విమర్శించారు. పాలక వర్గం చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామానుజ రెడ్డి, అనుముల నర్సిరెడ్డి, అనంత రెడ్డి, భరత్ రెడ్డి, పీబీ శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల శ్యాం సుందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మహేష్ రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడికి నివాళి



త్రిపురారంలో సత్తిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన కొడదల సత్తిరెడ్డి (56) త్రిపురారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పంప్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తు బ్రెయిన్ స్ట్రోక్ సమస్య వల్ల చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో సోమవారం పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అదికారులు మండల కేంద్రంలో సత్తిరెడ్డి ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. త్రిపురారం ఎంపీడీఓ విజయ కుమారి, కార్యదర్శి కొడిరెక్క రాజేందర్‌లు తక్షణ ఆర్థికసాయం కింద రూ. 10 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, అనుముల నర్సిరెడ్డి, చిలుముల శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు పీబీ రవి, ఆలంపల్లి జానయ్య, పీబీ శ్రీనివాస్, అనంత రెడ్డి, హుస్సేన్, శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



మిర్యాలగూడ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న బత్తుల మాధవి



పెద్దవూర: పులిచర్లలో బహుమతులు అందజేస్తున్న సాధన యూత్ సభ్యులు

మిర్యాలగూడ : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో సోమవారం మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి హాజరై ముగ్గులను పరిశీలించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాయం రజిత, ఉపేందర్‌రెడ్డి, అప్పనబోయిన వెంకటమ్మ, వెంకటయ్య, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, అప్పనబోయిన వెంకటయ్య, కారంపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని పులిచర్లలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాధన యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని షామిని రూ.5వేలు, ద్వితీయ వనజ రూ.3వేలు, తృతీయ అంజలి రూ.2వేలు, నాలుగవ బహుమతిని శ్రావణి రూ.వెయ్యి లను గెల్చుకున్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు రూ.500 ల నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బుడిగపాక సత్యనారాయణ, బొడ్డుపల్లి చిరంజీవి, కృష్ణ, నాగరాజు, శంకర్, చంద్రశేఖర్, వెంకటయ్య, చెన్నారెడ్డి, ముత్యం రెడ్డి, లోకానందం, మధు, అఖిల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర : పులిచర్లలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

నేత్రదానం



కుటుంబ సభ్యులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న క్లబ్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణం క్రాంతినగర్‌కు చెందిన వృద్ధురాలు బొమ్మగోని భద్రమ్మ సోమవారం మృతిచెందింది. కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి అంగీకరించి లయన్స్ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్లగొండకు సమాచారం ఇచ్చారు. ఆర్థోపెడిక్ డాక్టర్ హరినాథ్ నేత్రాలను సేకరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ చిరునోముల చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు శ్రీనివాస్, మల్లీశ్వరీ, వనజ, పద్మజ, రాఘవేంద్ర, దయాకర్, సాయి ప్రణజ, రేవంత్, సాత్విక్, శివ నారాయణి, సాయి నందన్, ప్రసన్నలక్ష్మి, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలోని శాంతినికేతన్ గురుకుల ఉన్నత పాఠశాలలో 2005-2006 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి మధుర స్మృతులను తులచుకొని సంతోషంగా గడిపారు. ఎన్నో ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆనాటి ఈనాటి ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాసిరెడ్డి అక్కిరెడ్డి, నందికొండ లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు రమేష్, వీరపరక్రమ రెడ్డి, సూదాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, స్వాతి, ప్రీతి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ యాదయ్య

చింతపల్లి : యువత క్రీడల్లో రాణించాలని ఎస్‌ఐ యాదయ్య అన్నారు. చింతపల్లి మండలంలోని గడియ గౌరారం గ్రామంలో సోమవారం సంక్రాతి సంబరాల్లో భాగంగా మాజీ ఎంపీటీసీ గుణమోని కృష్ణయ్య ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గుణమోని కొండల్ యాదవ్ చింతపల్లి మండల్ కోశాధికారి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తంగేళ్ళ శివకృష్ణ, మాజీ ఎంపీటీసీ కంబాలపల్లి స్వాతి యాదయ్య, నడింపల్లి శ్రీహరి, నడింపల్లి శ్రీనివాస్, కంబాల పల్లి రాజు, సతీష్ యాదవ్, ఐలేష్ యాదవ్ ఆది, జగదీష్, అఖిల్, నరేష్, ప్రవీణ్, విష్ణు, మహేందర్, పాల్గొన్నారు.